# వీధి వీచక్షణా

రచన : ''స్వప్నశ్రీ''

నిర్మల గోదావరి జలాలు ప్రశాంతంగా ప్రవహిస్తున్నాయి_అడ్డుగా డామ్ నిర్మించబముటచే నది కభిముఖంగా నున్న ప్రాంతము: అ అసుందరంగా చక్కని పిల్ల వాయలతో పారుతూ ఎడారిలందూ ఒయాశిస్సులుండే ప్రాంతములా మైళ్ళపొడవున విస్తరించి అత్యంత శోభయమానంగా ఉంది. గోదావరి డామ్‌కు సమీపములో నున్న సూపరింటెండింగ్ ఇంజనీర్ భవంతి మిలమలా మెరుస్తూ, స్వర్గసీమలా ద్విగుణీకృత మౌతూంది. పి. డబ్ల్యూ డి. వర్కర్ల సహాకారంతో చుట్టూవున్న మైదానమును ఆక్రమించుకుంటూ వేయబడింది పెళ్ళి పందిరి.

ప్రతీరాటకు కొబ్బరాకులు మధ్యభాగం సగం వదిలి సుందరంగా కట్టబడ్డాయి. వదిలిపెట్టిన స్థానే ఫ్లోర సెంట్ ట్యూబ్స్ ప్రతీదానికి అమర్చబడ్డాయి. చిఱుగాలికి ఆకు లూగుతున్నప్పుడు లైటింగ్ మారుతూ చూచేవారికి కన్నులపండుగ కావిస్తున్నాయి. పచ్చని తాటాకులతో కప్పబడిన పందిరి 'వైట్ షామినా'తో రమణీయంగా కవర్ చేయబడింది. దానికి అమర్చబడిన రంగు రంగుల వైర్ సెట్స్ 'రొటేటింగ్ స్విచ్ ద్వారా వెలుగుతూ ఆరుతూ ఆరుతూ ప్రేక్షకుల ఉల్లముల నానంద సాగరంలో ముంచుతున్నాయి.


ప్రహారీ గోడలావున్న 'రబ్బిష్ ప్లాంట్స్'కు చుట్టూ వైర్ సెట్స్ రమణీయమైన డిజైన్లలో వ్రేలాడదీయబడ్డాయి. ఓమూల ఎత్తుగా వున్న చింత చెట్టుకు బిగ్ సైజ్ వైర్ సెట్ అమర్చారు_ఓమారు పసుపురంగు బల్బులతో పువ్వు ఆకారంలో_మరోసారి ఎఱ్ఱటి బల్బులతో నక్షత్రంలా, ఓతూరి నీలం బల్బులతో బెదురుచూపులు చూస్తున్న లేడిలా, ఓమాటు తెల్లని బల్బులతో హంస యీదుతున్నట్లు ఒకే చెట్టుకు ఆపరేటింగు స్విచ్ సహాయ్యముతో అనేక రకాల దృశ్యాలు (తయారుచేసినవి) మారుతూ పట్టణవాసులను కూడ అబ్బురమందు ముంచెత్తుతున్నాయి_మరో విధంగా విద్యుచ్ఛక్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ_

కళ్యాణమంటపము కడు సుందరముగా కనకాంబరాలు, మల్లెలతో అలంకరించబడి, ప్రత్యేకమైన కేండిల్ పవర్ వెలుగుతో తేజిల్లుతూంది. ఓమూల పలావు భోజనాల నిమిత్తము టేబుల్స్‌తో కుర్చీలు అమర్చబడ్డాయి. రోలెడ్ వైట్ షీట్ రీములు టేబుల్స్ పై పొడవుగా పరచబడి బటన్స్‌తో మూల అణచబడ్డాయి. డైనింగ్ టేబుల్స్‌పై పలావు, పెరుగు చెట్నీ, స్వీట్, హాట్ మామిడిపండు...వగైరాలు కుర్చీలవంతు చొప్పునముందే వడ్డించబడ్డాయి. చేతులు కడుక్కొనేల డైనింగ్ పెండాల్‌కు సమీపంలో ఇంజనీరింగ్ వర్క్సుతో వరుసగా పది పైపులు తాత్కాలికంగా అమర్చబడ్డాయి. భోజనాలు ముగిసేంతర్వాత సేవించుటకు ఆకువక్కలు, సున్నం, అమృతపాటి అరటిపండ్లు 'ట్రే'లలో పేర్చబడి టేబుల్ మీదుంచబడ్డాయి.

మరోమూల వివాహానంతరముల వినోదంకొఱకు 'ఫిక్స్' చేసిన ప్రొగ్రామ్ నిమిత్తముల అత్యంత మనోహరంగా 'డికరేట్' చేయబడుతూంది స్టేజి.

అమోఘంగా ప్రజ్వరిల్లుతున్న లైట్ సెట్టింగ్స్‌ను చూచి వెఱచిందన్నట్లుగా చంద్రవంక వెన్నెలను సన్నగా ప్రసరిస్తుంది. సింహద్వారమున లైట్లతో కూడిన వెల్‌కమ్ బోర్డు, దానిపై భాగమున పెద్ద ప్లైవుడ్ బోర్డు కట్టుదిట్టాలతో అమర్చారు. దానికి విష్ణుచక్రం, శివలింగం, త్రిశూలం, శంఖు, దనుర్బాణాలు, కారు, విమానం, షిప్, 'రాకెట్ ఆకారాలలో రకరకాల 'స్మాల్ సైజ్ బల్బులు' ఆర్టికల్ కొరంగు చొప్పున ఒకే ఎరియాలో అమర్చబడ్డాయి. లైట్స్ ఆన్ చేయడంతో ఒక్కొక్కటి వస్తూ వరుసగా మాయమగుతున్నాయి. బంధుమిత్రాదులు అతిథులు వాటిని చూస్తూ వరుసగా మాయమగుతున్నాయి. బంధుమిత్రాదులు అతిథులు వాటిని చూస్తూ పదినిమిషాలు అచ్చటే వుండి కదలుట లేదనుటలో ఆతిశయోక్తి లేదు. కొందఱు డిగ్నిటీకి భంగం వాటిల్లుతుందేమోనని కన్నులు మిరుమిట్లు గొల్పుచున్న బోర్డును చూచి క్షణికం ఆగిముందుకు నడుస్తున్నారు.

విచ్చేసిన అతిథులకు అత్తరు పూసి, పుష్ప చచ్ఛాలందించి రిసీవ్ చేసుకుంటూ డైనింగ్ పెండాల్ వైపుకు పంపుతున్నారు వధువు వారసత్వులు. ముహూర్తం రాత్రి



సన్నెండు గంటల పదినిమిషాలు వుంది కావున విందు భోజనం ముందే సిద్ధపరిచారు. 'సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజారామ్ కుమార్తె చి॥ సౌ॥ విజయలక్ష్మి బి. యస్సీని మోహనరావు బి. ఇ (ఎలక్ట్రికల్)కు జరుపబడు వివాహ సందర్భమున విచ్చేసిన తామెల్లరు భోజనాలనుపక్రమించవలసిందిగా కోరుచున్నాం' అని స్పీకర్లో అతిఘనంగా ఎనౌన్స్ చేసారు.

వరుడు తరుపు వారొకమారు, డిపార్ట్‌మెంట్ వారొకసారి, వధువు బంధువు లొకతూరి, సంఘ పెద్దలు, ఛీఫ్ ఇంజనీర్స్, మినిష్టర్స్ ఒక ట్రిప్పు చొప్పున గ్రూపు గ్రూపులుగా డైనింగ్ పెండాల్‌లో పలావు భోజనం నారగిస్తున్నారు. భుజించిన వారు పందిరిలో పిచ్చాపాటి, అమ్మలక్కల కులాసా కబుర్లు పెళ్ళి ఆరాల చర్చలు జరుపుకుంటున్నారు. వృద్ధులు, బి. పి. ఉన్న వారు తమ తమ ఉన్నత స్థానాలలో ఆసీనులగుచున్నారు. కెమెరామన్‌లు నలుగురు ఫ్లాష్ కేమ్‌రాలలో కన్నుల పసందుగానున్న పందిరి, కళ్యాణ మంటపమును అనేక భంగిమలలో 'స్నేప్స్' తీస్తున్నారు.

పలావు భోజనాలు భుజించటం ఇంచుమించుగా ముగిసినట్లుంది. బంధుమిత్రాదులంతా తమ తమ ఉచితాసనాలలో కూర్చుని వధూవరుల నాశీర్వదించి మమ్ముల నానందసాగరంలో తేలియాడించెదరని ఆశిస్తూ యీ వివాహ మహోత్సవమును జయప్రదం గావించెదరని విశ్వసిస్తున్నాం' అంటూ ప్రతిధ్వనించింది స్పీకర్.

అందరూ క్రమంగావచ్చి సీట్లలో ఆసీనులగుచున్నారు. పురోహితుడప్పుడే మంత్రాలు వల్లించటం మొదలెట్టాడు. పెండ్లి కుమారుడొచ్చిన పదినిముషాలకు హంస నడకతో లజ్జావదనయై మంటపము మీద కరుదెంచింది వధువు.

'ఒరేయ్! ఆ పంతులు మంత్రాలు పేరుతో వచ్చి బూతులు కూడ వల్లిస్తున్నాడ్రా' అన్నాడొకడు తన తోటి కాలేజి స్టూడెంట్‌తో. ప్రేక్షకులంతా పురోహితుడి చర్యలు-వాక్కులను ఆసక్తితో చూస్తున్నారు. మరికొంతమంది ఫొటోలు పడుట కోసం మంటపంచుట్టూ తిరుగుతూ ఫోజులు పెడుతున్నారు. రాష్ట్రానికే మూడో పెద్ద యింజనీర్ అయిన రాజారామ్ కూతురగుటచే-పెట్టవలసి నన్నిచోట్ల పసిడితో నిగనిగలాడుతూంది వధు మేను.

'చీఫ్ ఇంజనీర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ల డాటర్స్' ఎంతదూరంగా వున్నార్రా! ఏం స్టైల్లో కళ్యాణకరపత్రాలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు లతాంగులకు, మనకు వాళ్ళే యిస్తే...ఆహా... 'అంటూన్నాడు పెళ్ళి కాహ్వానింపబడిన యువకుడతని మిత్రునితో, వారి ఆశలను అడియాశలు గావించ మధ్య వయస్కులైన పురుషులందించ సాగారు కరపత్రాలను. 'అక్షింతలు వేస్తున్నప్పుడు' అంటూ లేచి నిర్మలంగా ఉన్న డామ్ వాతావరణలను తిలకించుటకు బయల్దేరారు. ముహూర్తసమయము ఆసన్నమగుతుందని గ్రహించిన పురోహితులు జిలకర్ర బెల్లంతో కలిపిన ముద్దను తీసుకోసాగాడు మంత్రాలు వల్లిస్తూనే. గోదావరి పవనాలు చల్లగా ప్రేక్షకులను తాకి మనస్సులను రంజింప చేస్తున్నాయి. వివాహానంతరము ఆహ్వానితులను, అతిధులను నిండుచేతులతో పంపుటకు కొబ్బరి బోండాల ప్లాస్టిక్ కవర్లు గేటుదగ్గఱ పేర్చుతున్నారు పనివారు. వధువు తల్లిదండ్రులు పురోహితుని పిలుపుతో పెండ్లికుమార్తెను వెనుకచేరి ఆసీనులయ్యారు. పురోహితుని సహాయకుడు వధూవరులను దీవించమని పెద్దలందరకు కొంచెం కొంచెం అక్షింతలు యిస్తున్నాడు. మంగళవాద్యములు జోరుగా విజృంభించసాగాయి. సబ్ ట్రాన్స్‌ఫార్మర్ ట్రబుల్ వలన ఆ వీధ

Trade Mark


ప్రతి పేనాలకు సరిపోవు....
సర్జన్ ఇంక్
ఎల్లప్పుడు వాడి మీ పేనాలను శుభ్రపరచుకోండి
: తయారించువారు :
P. B. No. 424 Phone : 556
SURGEON INK FACTORY
Regd. No: 143922
BAKHIYATH ST., VELLORE 4. [N.A.]

అంతా కరంట్ పోయింది. అంతా చీకటి క్రమ్ముకుంది- చంద్రుని ఆధిక్యము లేకపోవుటచే. పురోహితుని గడియారము నెమ్మదిగా నడుస్తూందని గ్రహించిన పెద్దమనుష్యులు 'ముహూర్తం దాటిపోయింది' అంటూ అరవసాగారు. సెకన్ అంతా కరంట్ లేకపోవుటచే అందరు పైకి లేచారు. ముఖ్యంగా స్త్రీలు బంగారం సర్దుకుంటూ వారి వారి కార్లవైపుకు, విడిది గృహాలకు పరుగెత్తసాగారు. యువకులు, వింతగా చూస్తున్న పిల్లలు కళ్యాణమంటపాన్ని చుట్టుతున్నారు, కంట్రోలింగ్ చేయలేక 'కూర్చోండి' అని వాదిస్తున్నారు వాలంటీర్లుగానున్న కుటుంబ సభ్యులు. పురోహితుల్ని, అతని వాచీని 'పారేయమంటూ' అమర్యాద ప్రవర్తనతో ఏడిపించ సాగారు అచ్చటకు చేరిన యువకులు, స్టూడెంట్స్. గందరగోళంగా నున్న ఆ పెళ్ళిపందిరినుండి వధువును స్వర్ణసమేతంగా గృహములో చేర్చారు పెండ్లికుమార్తె బంధువులు.

'నష్టజాతకుడు వరుడు, బంగారం బొమ్మలాగున్న అమ్మాయినికూడ పొందలేక పోయాడు' అని కొందరు, 'అమ్మాయికేం? అపరంజీ బొమ్మకదూ' అని మరికొందరు.

'ధనికుడైన పెద్ద ఇంజనీర్ దొరగారి బిడ్డను కట్టుకుంటానికి తహతుండొద్దు? భగవంతుడికి తెలియకేంటి' అంటున్నాడు పాగచుట్టుకున్న గౌతు.

యీయువకు మాత్రం తక్కువుందా ఏం?...ఇంజనీర్ చదివాడు! అంటున్నారు మరికొందరు.

పెళ్ళికొడుకేం? నిక్షేపంలా వున్నాడు, ఎన్నైనా చేసుకుంటాడు? పీటలమీద పెళ్లి తప్పిందని దాన్ని ఎవరు



విజయ యింటర్నేషనల్ వారి "ఘర్ ఘర్ కి కహానీ"లో మాస్టర్ మహేష్, మాస్టర్ రిప్పల్, బేబిసోనియా, నిరూపరాయ్ బాలరాజ్ సహానీ.

చేసుకుంటారంట' భామ్మల వాక్కు.

'నక్షత్రబలం శూన్యం అంటే...అందులోను గ్రహపాటు గాని చిలుకా గోరింకల్లా ముచ్చటగానున్న జంట అలా అయిపోవట మేమిటండీ' ఆడంగుల సంతాపము.

'పెళ్ళికూతురు తల్లి ఏమైపోయిందో...స్పృహ తప్పిపోయిందట' వ్యధాపూరిత కంఠం-పలువురు పలు మాటలంటి.

'వాట్ యీజ్ దిస్ 'ముహూర్తమ్స్' ఫర్ మేరేజెస్-ధర్ దిస్, 'దోజ్ టు హీవ్ టు సఫర్ నా' అని మాట్లాడుతున్నారు. చదువుతో పైకొచ్చిన సంస్కర్తలు.

'ఒక్కగా నొక్క కూతురు లక్షలు ఖర్చుచేసి అతి ఘనంగా చేద్దామని ఇంత అట్టహాసం చేసాను. అంతా సుడిగుండమై పోయింది' అనే హృదయావేదలతో - ఎంతో హుందాగాను దర్జాగానూ తిరిగే వధువు తండ్రి రాజారామ్ విచారవదనంతో భవంతిలో ఓమూల చతికిలబడ్డాడు. నూరేళ్ళ పంటయిన తన జీవతరథము ఇలా దారిపట్టినందుకు కుమిలి కుమిలి ఏడుస్తూంది వధువు.

'ఆ వివాహరేఖ అలాట లిఖితమైయుండేమో?- పూర్వజన్మ సాఫల్యమేమో?' ఎవరుకు తోచిన నిందిత పలుకులు వారు అంటున్నారు.

బంధుమిత్రాదులు-వధూవరులు ఆనందసాగరంలో పయనిస్తూండగా ముహూర్తమనే తుఫాన్ వారిని బలవంతంగా విషాధం లోనికి నెట్టుకుపోయింది, నవ్యచైతన్య శోభతో కళకళ లాడుతూ నందనవనములా విలసిల్లే వారి జీవితాలు ఎండిన మానులైయ్యాయి, మరో ముహూర్తానికి ఒప్పుకుంటారా? అసలు...యీ ముహూర్తాలను మనం కదా-సృష్టించింది. ముహూరాలు వాటి అవసరాలు మారి-అర్ధాలుమారి, కాలంమారి, రోజులు మారి జీవన ప్రమాణం మారి-మనుషులు మారి - యీ ప్రంచాన్నే సస్మరించేలా మానవుడు మరోప్రపంచంలో చేరుతున్నా నియమాలు మారవు, ఆచారాలు మారవు. నిండు జీవితాలను రీతులకోసం-రివాజులకోసం బుగ్గిపాలు చేయుటమేనా? కన్యగా విలువలేదు సంఘంలో. పురుషుడు అండగా లేని స్త్రీజీవితం-వ్యర్ధం. అది ఎన్నో ఆనరాలకు దారితీస్తూంది. 'నా జీవిత అధ్యాయము నేమారుస్తూ సర్వసౌఖ్యాలు అందుకునే సమయం ఆసన్నమగుతూ ముడిపెట్టబడతాయి రెండుబ్రతుకులు' అనే తలంపుతో ఉవ్విలూరుతున్న వధువు మదిని బ్రద్దలుచేస్తూ సర్వనాశనం చేసిందీ ముహూర్తపిశాచి, పురుషుడుగా అతనికేం బెంగలేదు, రాజాల మరోపాతికమంది వస్తారు. ఇప్పుడు-ఆ అమ్మాయి గతేమిటి? పీటలమీద పెళ్ళిజరుగ



అభినేత్రి కిసిమిస్

లేదంటే ఆ యువతిని పెండ్లాడు కెవరొస్తారు? ప్రభుత్వం నిషేధించిన వరకట్నాలు, యిచ్చిన, బియస్సీ, కాదు యమ్మెస్సీ చదివిన పీటలమీద పెళ్ళి ఆగిన ఆ వనితను వరించుటకే వరుడొస్తాడు? ఆ అమ్మాయి బ్రతుకు ఇక ఎడారి జీవితము కావల్సిందేనా? అనాదిగా వస్తూన్న మూఢాచారాలకు అంతంలేదా! సంఘంలో దీని కిక మార్పురాదా?' సరియైన మంచి జంటను నూటికి (కోటికి) ఒకటి కూడ ఏర్పరచడని పేర్గాంచిన బ్రహ్మవాక్కును తలదన్నిందీ 'జంట' అనుకుంటున్న ప్రేక్షకులను నిరుత్సాహపరచి అగాధంలోనికి ముంచివేసింది.

హానీ మూన్ కు రాకెట్ పై మూన్ లాండ్ వెళ్ళవా మనుకున్న నూతన వధూవరులను అధః పాతాళానికి దింపింది, ముహూర్తమనే సబ్ మెరీన్.

